ఘ్రాణేంద్రియం । అహంకారంనుంచి గంధం పుచ్చుకొనవలెననేవృత్తిపుట్టింది । దానిపేరే ఘ్రాణేంద్రియం । దీనికధిపులు-అశ్వినీదేవతలు । పృథ్వీమహాభూతం । గంధంవిషయం । యిదిపృథ్వీమిశ్రితాగ్న్యర్థచతుర్థాంశ॥

౯. విషయపంచకం.

శబ్దవిషయం ॥ అంతఃకరణనుంచి శబ్దంపుట్టింది। యిది సుశబ్దాపశబ్దములు-ఇది ఆకాశాన్వితోదకార్ధచతుర్థాంశ,

యిదిపామును-లేడినిబంధనంచేసును॥

౧౦, స్పర్శవిషయం.

స్పర్శవిషయం ॥ మనస్సునుంచి స్పర్శంపుట్టింది । యిదిశీతోష్ణములు। యిదివాయురన్విత్రోదకార్ధచతుర్థాంశ । యిదియేనుగునుబంధనచేసును॥

౧౧. రూపవిషయం.

రూపవిషయం॥బుద్ధినుంచిరూపంపుట్టింది। యిదిరక్త-శ్వేత-కృష్ణ-ధూమ్ర-హరిత-పీతములు। యిది అగ్న్యన్విత్రోదకార్ధచతుర్థాంశ। మిడుతనుజంపును॥

౧౨. రసవిషయం.

రసవిషయం ॥ చిత్తమునుంచి రసంపుట్టింది । యిది లవణామ్లతిక్తమధురకటుకషాయాలు। యిదివుదకార్ధం। చాపనుచంపును॥

౧౩. గంధవిషయం.

గంధవిషయం॥ అహంకారంనుంచిగంధంపుట్టింది। యిదిసుగంధ దుర్గంధములు । యిదిపృధివ్యన్విత్రోదకార్ధచతుర్థాంశ । తుమ్మెదనుచంపును॥

౧౪. కర్మేంద్రియపంచకం.

వాగింద్రియం ॥ అంతఃకరుణనుంచి శబ్దంపలుకవలెననేవృత్తిపుట్టినది । దానిపేరేవాగింద్రియం । దీనికధిపతి అగ్ని । సరస్వతిఅధిదేవత । సువాక్కు- దుర్వాక్కు- విషయం । నాగవాయువు ॥

౧౫. పాణీంద్రియం.

పాణీంద్రియం ॥ మనస్సునుంచి సేవ చెయ్యావలెననే వృత్తిపుట్టింది। దానిపేరే పాణీంద్రియం-దీనికధిపతి ఇంద్రుడు। దానప్రతిగ్రహాలువిషయం। కూర్మవాయువు॥

౧౬. పాదేంద్రియం.

బుద్ధినుంచిరాకడపోకడచెయ్యావలెననే వృత్తిపుట్టింది। దానిపేరే పాదేంద్రియం। దీనికధిపతి-ఉపేంద్రుడు। గమనాగమనములువిషయం। కృకరవాయువు॥

౧౭. గుహ్యేంద్రియం.

గుహ్యేంద్రియం॥ చిత్తంనుంచిమూత్రం చెయ్యావలెననేవృత్తిపుట్టింది। దానిపేరేగుహ్యేంద్రియం। దీనికధిపతిప్రజాపతి। ఆనందంవిషయం। ధనంజయవాయువు॥

౧౮. పాయురింద్రియం.

పాయురింద్రియం। అహంకారంనుంచి మలవిసర్జనం చెయ్యావలెనని వృత్తిపుట్టింది। దానిపేరే। పాయురింద్రియం। దీనికధిపతిమృత్యువు। మలవిసర్జనంవిషయం। దేవదత్తవాయువు॥

౧౯. భూతసృష్టి.

ఆద్యాన్మహాకాశః। మహాకాశాన్మహావాయుః। మహావాయోర్మహాతేజః। మహాతేజాన్మహాసలిలం। మహాసలిలాన్మహాపృథ్వీ॥ ఆత్మనఆకాశఃసంభూతః। ఆకాశాద్వాయుః। వాయోరగ్నిః। అగ్నేరాపః। అద్భ్యాంపృథ్వీ॥

౨౦. భూతపంచకం.

ఆకాశం ॥ శబ్దంనుంచి ఆకాశంపుట్టింది । దీనికి ప్రతిధ్వనియిచ్చేదిగుణం। బయలైయ్యుండుటధర్మం। తిరగనిచ్చుటకూర్చోనిచ్చుటకర్మం । దీనికికృష్ణవర్ణం । లవఖిదేవతసూర్యుడు ॥ అవకాశం । అచ్ఛిద్రం। అస్పృశ్యత్వం। నీలవర్ణత్వం । శబ్దం ॥ తమోగుణాన్నుంచిపుట్టింది।త్రిగుణాత్మకం ॥

౨౧. వాయువు.

స్పర్శనుంచివాయువుపుట్టింది । భిసిభిసిఅనేశబ్దగుణమున్ను । శీతోష్ణములనేస్పర్శమున్ను । చలించుటమనేధర్మమున్ను ।పొదిజేసుటమనేకర్మమున్ను । హరితవర్ణమున్ను కలది । దీనికియింద్రుడధిపతి ।సంచారం। చలనం । స్పర్శం।శోషణం । ధూమ్రవర్ణంకలది।ఆకాశంనుంచిపుట్టింది। త్రిగుణాత్మకం॥

౨౨. తేజస్సు.

రూపంనుంచితేజస్సుపుట్టింది । భుగభుగమనేశబ్దగుణమున్ను । ఉష్ణస్పర్శాన్ను । ప్రభారూపమున్ను। పాకంచేసుటమనేకర్మమున్ను । ఉష్ణించుటమనేధర్మమున్ను । కలది । దీనికిరుద్రుడధిపతి ॥ దాహకత్వంపాచకత్వం । ఉష్ణత్వప్రకాశత్వరక్తవర్ణత్వములుగలది । వాయువునుంచిపుట్టినది । త్రిగుణాత్మకం ॥

౨౩. ఉదకం.

రసంనుంచివుదకంపుట్టినది। దీనికిభుళభుళశబ్దగుణమున్ను । శీతస్పర్శాన్ను । శుక్లరూపమున్ను । మాధుర్యాంస

మున్ను । తడుపుటమనేధర్మమున్ను । ముద్దజేసుటమనేక ర్మమున్ను । శ్వేతవర్ణమున్నుకలది । దీనికి అధిపతివిష్ణు । ప్రవాహంఆప్యాయనం । ద్రవం । రసం । శ్వేతవర్ణంకల ది । అగ్నినుంచిపుట్టినది । త్రిగుణాత్మకం॥

౨౪. భూమి.

గంధంనుంచిభూమిపుట్టినది - దీనికికటకటధ్వనిన్ని । కఠినస్పర్శ । నీలాదికచిత్రరూపం । మధురామ్లాదిరసం । సువాసనదుర్వాసనలు । కఠినత్వధర్మమున్ను॥ ధరించుట మనేకర్మమున్ను।పీతవర్ణమున్ను।బ్రంహ్మాదిదేవత॥ యిన్ని కలది। స్థూలతా ॥ నానాకారత । కాఠిన్యం । గంధంపీత వర్ణంకలది ॥

౨౫. గుణత్రయం.

సత్వగుణం । బుద్ధినుంచి పుట్టినది । దీని పేరే బ్రాహ్మజ్ఞానం - దీనినుంచిదేవలోకప్రాప్తి । అదేఅన్య దాజ్ఞానబుద్ధి । దీనదేవయోనిప్రాప్తి । దీనిధర్మంస్వప్నా వస్థ । నిత్య నైమిత్తిక కర్మం ॥ వైరాగ్యం ॥ శాంతి ॥ ఔదార్యంకలది । సౌమ్యం । జ్ఞానం । స్నానం । హోమం । క్షమా । సత్సహవాసం । నిశ్చయం । శ్రద్ధా । ధైర్యం । వివేకం । యీపదీ । దీని గుణాలు ॥ దయా । ధర్మం । కృపా । భక్తియిన్ని దీనిగుణాలే ॥యెనిమి॥

౨౬. రజోగుణం.

రజోగుణం । మనస్సునుంచి రజోగుణంపుట్టింది । దీ నిపేరే విషయాసక్తి । దీన మనుష్యలోకప్రాప్తి । అన్య

ధాజ్ఞానజన్యం । దీనమనుష్య యోనిప్రాప్తి । దీనిధర్మం జాగ్రదవస్థ । కామ్యకర్మం । కామక్రోధ లోభాదులుగలది । దర్పం । మందం । అహంకారం । విషమవాదం । అప్రియవాక్యం । ఉద్యోగం । మత్సరం । కోపం । యీ యెనిమిదిరాజగుణాలు ॥ దానం । భోగం । శృంగారం । వస్త్రగ్రహణం । స్వార్థం । యివియన్నియుకలది ॥ యెరుకమరుపులుకలశినది ॥

౨౭. తమోగుణం.

అహంకారమునుంచిపుట్టినదితమోగుణం । ఆలస్యం । మోహం । నిద్రా-చాపల్యం । హీనవృత్తి । పరనిందా । హింసా । సాంప్రష్టత్వం । వివాదం । శోకం । కలహం । వధా।వంచన । యివితమోగుణగుణాలు । యీ తమోగుణంపేరే మోహభ్రాంతి । దీనఅధోలోకప్రాప్తి । యిది అన్యధాజ్ఞానజన్యం । దీనపశ్వాదియోనిప్రాప్తి । దీనిధర్మం । సుషుప్త్యవస్థ । తామసకర్మం । ఆలస్యం।భ్రాంతి । తొందర । మొదలైనవికారములుగలది ॥మరుపు॥

౨౮. ఈశ్వరదేహచతుష్టయం.

మహాకారణం ॥ ఈశ్వరుని మహాకారణశరీరం మాయ । మూలప్రకృతి । స్వరాట్టు - అనాహతం । పంచబ్రహ్మమయంబు । పంచభూతములకు హేతుభూతం । దీనికి సర్వసాక్ష్యావస్థ। ఈశ్వరుడభిమాని । శుద్ధసాత్వికాహంకారం । జ్ఞానశక్తి । బ్రంహ్మాండాతీతస్థానం । సర్వకర్తృత్వ - సర్వపాలకత్వ । సర్వసంహారకత్వ - సర్వ ని

యామకత్వ - సర్వభోక్తృత్వ । సర్వేశ్వరత్వాది-షడ్గుణైశ్వర్యభోగం । ఓంకారమాత్మక । మహాత్మ । నిరంజనస్థానం । అర్ధమాత్రక । యిదే అంతటికిమూలం । యిదే త్రిగుణాలపుట్టిల్లు-సునీలగత-స్ఫటికవర్ణం । విద్యావిద్యాచ స్వయమేవభవతి-అనివున్నది ॥

౨౯. ఈశ్వరుని కారణశరీరం.

ఈశ్వరుని కారణశరీరం ॥ అవ్యాకృతమాయ । యిదేస్థానం । మహాతత్వం । మకారమాత్ర - విస్మరణ ॥ ప్రళయావస్థ । రుద్రుడభిమాని । తామసాహంకారం । యీ అహంకారంవలన తాపత్రయాదులుపుట్టినవి । ... ద్రవ్యశక్తి । అగ్నిస్థానం । సర్వసంహారభోగం । ... ర్ధాత్మ । దీనమహదహంకారాదులుబుట్టును । యిదిత్రిగుణగర్భం । బిందోపాధి - పంచభూతాలకుకారణం । దీనికిపార్వతిశక్తి । కైలాసస్థానం । కృష్ణవర్ణగతశ్యామవర్ణం । యిదిప్రణవతృతీయ్యపాదం ॥ అజ్ఞానంకేనభవతీతిచేత్-నకేనాపిభవతి॥

౩౦. ఈశ్వరుని సూక్ష్మశరీరం.

ఈశ్వరునిసూక్ష్మశరీరం-హిరణ్యగర్భం । ఉకారమాత్ర । స్థిత్యవస్థ । విష్ణుఅభిమాని । సాత్వికాహంకారం । యీఅహంకారంవలన - సూర్యాదిదేవతలుపుట్టిరి । దీనికిదశదిక్కులు-శ్రోత్రంబులు । వాయువు త్వగింద్రియంబు । సూర్యుండు-నేత్రంబులు । వరుణుండు-జిహ్వేంద్రియంబు।అశ్వినీదేవతలు-ఘ్రాణేంద్రియంబు। వంహ్ని-వా

గింద్రియంబు।యింద్రుండు-కరంబులు । ఉపేంద్రుండు-
పాదంబులు । బ్రహ్మ-గుహ్యంబు ॥ మృత్యువు-గుదంబు ।
జ్ఞాతృవంతఃకరణ । మనంబు-చంద్రుండు । బుద్ధి-బ్రహ్మ।
క్షేత్రజ్ఞుండు-చిత్తం । అహంకారంబు-రుద్రుండు । దీనికి
చంద్రస్థానం । సర్వపాలకభోగం । లక్ష్మీశక్తి । వైకుంఠ
స్థానం । శ్వేతవర్ణగతకర్బురవర్ణం । నీలమేఘమందుం
డే । మెరుపువన్నె । యితనికిసప్తవాయువులుప్రాణాలు।
యిదిప్రణవద్వితీయపాదం ॥

౩౧-ఈశ్వరునిస్థూలశరీరం.

ఈశ్వరునిస్థూలశరీరంవిరాట్టు। యిందుకు-అకారమా
త్ర । సృష్ట్యవస్థ - బ్రహ్మాభిమాని । రాజసాహంకారం।
పృథివ్యాపస్తేజో వాయురాకాశ చంద్ర సూర్యాత్మలనే
అష్టమూర్తులీశ్వరునియొక్క విరాడ్రూపంబగు స్థూల
దేహంబు। దీనికిక్రియాశక్తి। సూర్యస్థానం। సర్వకర్తృ
త్వభోగం। యిందుకు-ఆత్మ । భూతాత్మ । యితనికిధర
ణిపాదములు । దివితలంమస్తకం । అంతరిక్షంనాభి। యి
ట్టివిశ్వశరీరునకు । అతలంబుపాదంబులు । వితలంబుగు
ల్భలు । సుతలంబుజంఘలు । రసాతలంబు జానువులు ।
మహాతలంబూరువులు । తలాతలంబుకటిప్రదేశం । నా
గలోకం నాభ్యధోభాగం। భూలోకంనాభి। భువలో
కంజఠరం।మహాలోకంకంఠం । జనలోకంముఖం। తపో
లోకం భ్రూమధ్యం । సత్యలోకంసహస్రారం। దీనికిసావి
త్రీశక్తి । సత్యలోకస్థానం । రక్తవర్ణ గతపీతవర్ణం ।

జీవునిహాలుగోశరీరం । యితనికిస్థూలశరీరం । యిది ప్రణ
వప్రథమపాదం । సముద్రాలుకుక్షి । నదీనదములునాడులు ।
పర్వతంబులు శల్యంబులు । వృక్షలతలురోమంబులు ॥

౩౨-. జీవదేహచతుష్టయం.

జీవునిమహాకారణశరీరం । యిదేమూలమాయ । యి
దేఅంతఃకరణ । అర్థమాత్ర । స్ఫురణరూపం । ధ్వనిరూపం ।
జ్ఞానం । స్మరణ । యిదనై అయిదోతత్వం । తుర్యావస్థ । ప్రత్య
గాత్మాభిమాని । శుద్ధసాత్వికగుణం । అక్షరస్వరూపం ।
కూటస్థం । పంచభూతోత్పత్తికి హేతువైన - సద్యోజా
త-వామదేవ । అఘోర-తత్పురుష-ఈశానులనుపంచబ్ర
హ్మలుగలది । ఆదిశక్తిపరాశక్తి - జ్ఞానశక్తి-ఇచ్ఛాశక్తి ।
క్రియాశక్తులుగలది । ప్రేరేపకంబులైన । పంచప్రాణం
బులు । పంచాక్షరియనే-పంచేంద్రియంబులుగలది । బ్రం
హ్మ-విష్ణు-రుద్ర-ఈశ్వర-సదాశివులను । పంచకర్తలంత్తః
కరణంబులుగలది । దీనికిమూర్ధస్థానం । ఆనందఅనుభా
సభోగం । ఓంకారమాత్రుక । నిర్మలాత్మ । యిదిబ్రం
హ్మానుసంధానంజేశేది । మసుర్గామాత్రప్రమాణం । మే
ఘకాంత్తి । అతసీపుష్పసంకాశం । సునీలవర్ణం । ధూ
మ్రవర్ణం । యిదిప్రణవచతుర్థపాదం । అంతఃకరణ । అం
తఃకరణ-ప్రతిబింబచైతన్యం । తదధిష్ఠాన చైతన్యంగల
శీ-జీవుడనవైనది ॥ బ్రంహ్మానుసంధానమనంగాయేమంటే ॥
పరమజడమయిన స్థూలదేహమునుసేగాను । జ్ఞానకర్తల
క్షణంబులుగల యింద్రియంబులునేగాను । గమనాగమ

నములుగల ప్రాణములునేగాను। మాట్లాడే నోరునునేగాను। స్ఫురణగల అంతఃకరణానునేగాను। సంకల్ప వికల్పాత్మకమైన మనస్సునునేగాను। నిశ్చయగుణంగల బుద్ధినినేగాను। చింత్తజేశెచిత్తమునునేగాను। దేహాంన్ని లేవనెత్తెఅహంకారమునునేగాను। గుణంత్రయంనేగాను॥ నేనుఅభోక్తను। అర్థమాత్రకు ఆవలివాడను। శక్తిత్రయాతీతుడను అనియెరుగునది.

౩౩. జీవునికారణశరీరం.

జీవునికారణశరీరం॥ అజ్ఞానం। గుణసాంమ్య మాయా। దీనిపేరేమహత్తత్వం। మకారమాత్ర। విస్మరణ। సుషుప్త్యవస్థా। ప్రాజ్ఞుడభిమాని। తమోగుణం। దీనందువాయురూపమైన-వుశ్వాసంవుంన్నదిగనుక। యిదితిరిగేటందుకు ఆకాశంవున్న దనవలెను। ఆకాశానిలములువుండబట్టి। అనలజలాలువున్నవనవలశెను। యివిఅంన్నీవుండేటంనుకుభూమిగావలెగనుక-అదీకూడావున్నదని అనుకోవలశినది। యీబీజరూపాలైనపంచభూతాలుగలశినదానిపేరే కారణాశరీరం। దీనికిస్థానంహృదయం। చిదాత్మాహంకార జీవాత్మసంగమమే కారణతనువు। ఆకాశాహంకారములు - కారణతనువు। దీనికిహృదయస్థానమే - ద్రవ్యశక్తి। ఆనందభోగం। పరమాత్మ పారమార్థికుడు।యిదిసాభాస। అవ్యాకృతం। దీనికిఅంగుష్టార్ధప్రమాణం। కృష్ణవర్ణం। పశ్యంతివాక్కు। ఆనందభోగం। మకారమాతృక। యిదిప్రణవ తృతీయ్యాపాదం।

యిదిసత్తుగాదు-అసత్తుగాదు-సదసత్తులుగాదు। ఆత్మకు భిన్నంగాదు। అభిన్నంగాదు। భిన్నాభిన్నంగాదు। సావయవంగాదు। నిరవయవంగాదు। ఉభయంగాదు। ఇది ఆనందమయకోశం.

౩౮. జీవునిసూక్ష్మశరీరం.

జీవునిసూక్ష్మశరీరం ॥ ఉకారమాత్ర। స్వప్నావస్థ। తైజసుడభిమాని। సత్వగుణం। పంచప్రాణ-పంచజ్ఞానేంద్రియ - పంచకర్మేంద్రియ- మనస్సులుగలశి - షోడశవికారాత్మకం। సూక్ష్మశరీరమని కొందరన్నారు। బుద్ధిని గలిపి పదియేడవయవలిదని కొందరంన్నారు। చిత్తాహంకారములగలిపి పందొంమ్మిద వయవలిదని కొందరన్నారు। యిందులోనే అంతఃకరణను విషయపంచకాన్నికలిపి। యిరువై అయిదు ఆవలియవలిదని కొందన్నారు। యీపైవి అన్నీ। ఒక్క అంతఃకరణపొట్టలోనివే-కనుక। కొందరు, ఒక అంతఃకరణనేఅంన్నారు। కొందరు విషయ పంచకాన్ని తీశివేశి। భూతపంచకాన్ని కలుపు కొంన్నారు ॥ దీనికికంఠస్థానం। అగ్నివాయువులుగలశి। సూక్ష్మశరీరమనబడును॥జ్ఞానేంద్రియపంచక। కర్మేంద్రియ పంచక। మానసాఖ్యంతఃకరణచతుష్టయం। తత్కార్యకాలం। భూతపంచకం। దశప్రాణాలు - యిట్టి అష్టపురంబులుగలది। దీనికి ఇచ్ఛాశక్తి। స్వేచ్ఛాభోగం। అంతరాత్మ। ప్రాతిభాసికుడు। యీదేహంవాసనకు బిఘారమైనది ॥ దీనికివివిక్తభోగం। ప్రాణధర్మమనోధర్మాలై

నక్షుత్పిపాస శోకమోహాలనే ఊర్మిచతుష్కం గలదు। అంధ-బధిర-మూక-ఖంజ-పంగు-క్లీబత్వాది ధర్మాధర్మ। స్వర్గ-నరక బంధమోక్షాలుగలది। ప్రాణమన్మో విజ్ఞాన కోశత్రయాత్మకమైనది। అంగుష్ఠప్రమాణంగలది। శ్వేత వర్ణం। యిదివిక్షేపశక్తి.

౩౫. జీవునిస్థూలశరీరం.

జీవునిస్థూలశరీరం। యీదేహంఆత్మస్వరూపంకాదు। ఆత్మస్వరూపంవేరే। దేహస్వరూపంవేరే। దేహంపాంచభౌతిక ఆకారం। యిదియెట్లాగంటే॥ పంచభూతాల నుంచిధాన్యంనిర్మాణంఅయినది। ఆధాన్యమువలనఅన్నం అవుతుంది। ఆఅన్నమునుంచిదేహనిర్మాణం అయినది! యీదేహంపేరు అధిష్ఠానం। దీనికి అకారమాత్ర। జాగ్రదవస్థ - విశ్వుడభిమాని॥ రజోగుణం॥ ఆకాశాంశలైన - రాగద్వేషభయలజ్జామోహాదులును। వాయుఅంశలైన - చలనవలనధావన। అకుంచనప్రసరణాలున్ను। అగ్నిఅంశలైన క్షుత్తృష్ణా నిద్రాలస్య సంగమాదులున్ను। ఉదకాంశలైన। లాలమూత్రస్వేదరక్తశుక్లములున్ను (శుక్లమనగా=చీముకర్థము) పృథ్వి అంశలైన అస్థిమాంసత్వగ్నాడీరోమాలున్ను కలిశిన। యీయిరువైఐయిదింటిపేరుస్థూలదేహం। యిదితొంబయిఆరు అంగుళాలేకాని, తొమ్మిదిజానలేకానిపొడవు। నాలుగుజానల వెడలుపు-దీనిలోడెబ్బదిపెద్దయెముకలు। తొమ్మిదిపలాలుగుండెలు। నూటతొంబదిమర్మస్థానాలు। డెబ్బదిరెండు

సంధులు। ముప్పదియారుపిడికిళ్ళ మాంసం। ముప్పదిమూడు కోట్ల రోమంబులు - డెబ్బదిరెండువేల నాళ్లు । ముప్పది మూడుమూళ్ల పెద్దపేగు । అర్థశేరు రుధిరం । ఒకసోల పైత్యం। అరసోలెడుశ్లేష్మంవుండును ॥ దీనికియుక్తభోగం క్రియాశక్తి। జీవాత్మవ్యాపహారికుడు । యీదేహంలింగ శరీరానకు । బిఘారమైనది । దీని పేరే భూతకర్దమం । దీనికిస్థూలభోగం । ప్రణవప్రథమపాదం । అన్నమయకో శం । ఆవరణశక్తి । స్థూల,కృశ,హ్రస్వ, దీర్ఘ,ప్లుత,దే వదత్త - యజ్ఞదత్త - ధనుంజయులనె । నామరూపవ ర్ణాశ్రమ । కులగోత్రాదులుగలది । పితృసంబంధమైన- మజ్జ-నాళ్య-స్థులనే । కోశత్రయమున్ను । మాతృసంబం ధమయిన । చర్మమాంస రుధిరములనె । కోశత్రయము న్ను। కలిసినషట్కోశాలది ॥ అస్తితే-జాయతే- వర్ధ తే-పరిణమితే - అపక్షియ్యతే-వినశ్యతులనె - షడ్భావ వికారాదులుగలది ॥ అంగుళం- నవప్రమాణం ॥ రక్తవ ర్ణం । దీనికిజననమరణాదులనే ఉత్పత్తిద్వయంగలది.

ఇంకా-కొన్ని ఆవశ్యకమయిన వివరములుయీగ్రం థములో గ్రంథ బాహుళ్య మవుతుందని సలిపి, మావల్ల నే, యీగ్రంథము వెంట వేరే రెండుగ్రంథములు అచ్చు వేయించియున్న వాటిలో సంపూర్ణముగా అతి ముఖ్యాం శములు వేశినాము గనుక తెలియగలందులకు యిచ్చట యీమాటలువ్రాయబడినవి.

శ్రీశివరామ దీక్షితులవారిబోధ-వచనరూపము

పల్లవి.

ఏమిజెప్పుదు-పరమగోప్యముయెందుదాచకయున్నది

అనుపల్లవి.

ఏమిగాకను - యేమిలేకను । యేమొయేమనరానిదీ ॥

చరణములు.

నామరూపములేనిదీ - అదినాశమెన్నడుగానిదీ । సామవే
దాతీతమైనదిసగుణభేదములేనిదీ॥ ౧ ॥ ఉన్నదున్నట్లున్న
వారికివున్నదేతానైనదీ-వున్నదేమోవున్నదీ।అదివ్యూహ
సోహాలులేనిది ॥ ౨ ॥ ద్వాదశితోగూడిపాయక తగులు
కతానున్నదీ।యాదిమరచినమర్పులేనిది-యెంత్రచిత్రం
బైనది॥౩ ॥ చూపులేనిదిరూపులేనిది-సుఖముదుఃఖములే
నిది । చూపుచూడక-చూపువారికిసులభమైతానున్నదీ।
౪ ॥ ఎంత్రవారికిదుర్లంబది - యెంతకఠినంబైనది। సంత
తముధ్యానించువారికి-స్వతఃసిద్ధంబైనది ॥ ౫॥ సర్వసర్వాం
తరముతానై-సర్వకల్పనలేనిది । సర్వపావనమైనవారికి-
పావనమైతానున్నదీ ॥౬॥ ఖండఖండముగానిదిఅది-కర్త
మార్గముగానిది । అండబాయకనుండి అంతట-నిండితా
నై యున్నదీ ॥౭॥ సోహభావముశూన్యమైనది-చూపచెప్ప
నరానిది । సాహసంబునగురునికృపగల-సాధుసమరసమై
నది ॥౮॥ పుట్టుచావునుపూర్వపరముల-పుణ్యపాపములే
నిది । బట్టబయిటనేవున్నదిఅది-బ్రహ్మమెన్నడుగానిది ॥
౯ ॥ హరిహరాదులకందరానిది- అండపిండములేనిది ।
నాసికకొన్నదియెరుకలేకనె- యెదుటనేతానున్నది॥ ౧౦॥

పగలు రేయినుగానిదిఅది-పట్టముట్టగరానిది । అగణితం బై సకలదేశము-లందుతానేయున్నది॥౧౧॥ నిర్మలమునిర్బీజమైనదినిండివెలితియుగానిది । కర్మకై చెరియించుదుర్మద-కండ్లకగపడకున్నది ॥౧౨॥ సర్వకాలము వకటీరై సాక్షిలేకనెయున్నది । కూర్మితోదుతనేనునేననే-గురువులకుగురువైనది ॥ ౧౩ ॥ ఎరుకయెన్నడులేకయితరము-మెరుకలేకనెయున్నది । రాకపోకడలేనిది-అదిరాజమార్గంబైనది ॥౧౪ ॥ మొదలుకొనలును లేకఅంతట-మొనశిమెడతెగకున్నది। బదులులేకనేకదలకున్నది-భావగమ్యంబైనది॥ ౧౫॥ ఎప్పటికితానొకటీరై-గొప్పకొంచెముగానిది। యిప్పుడప్పుడుమెప్పుడనకను-ముప్పులేకనెయున్నది॥ ౧౬ ॥ ఉన్నదున్నదిలేనులేదనె-వుపమశూన్యంబైనదీ। చెన్నుమీరగతెలివిగానిది-చలనమెన్నడులేనిదీ ॥ ౧౭ ॥ అనుమతములుగానిదీఅది- అప్రమేయంబైనది । దూరశ్రవణముదూరదృష్టికి-దూరమైతానున్నదీ॥ ౧౮॥ దేశమన్నదిలేనిదీ-వుపదేశమన్నదిగానిదీ । దేశదేశములందుతనకొక-దేశమనిగురిలేనిదీ॥౧౯ ॥కంటిలోపలమెరుకబ్రహ్మము - కాదుకాదనరానిది ।వెంటవెంటనెదంటబాయక-తంటలేకనెయున్నది॥ ౨౦॥ ఊరకున్నదిమెందుదోచక-వుండిలేనిదిగానిది । కోరికెన్నడులేకఅది- వైకుంఠమైతానున్నది ॥౨౧॥ ఎరుకలేనిదిమరుపులేనిది-హేతువెన్నడులేనిదీ । కరుకుమెత్తనలేకకార్యా-కారణముగతమైనదీ॥ ౨౨ ॥ ఘాతశత్రులఘాతబొందను-కలిమిలేములులేనిదీ।

భూతపంచకశూన్యమైనది-పురుషరూపముగానిది॥ ౨౩ ॥ ఎప్పుడంటేఅప్పుడున్నది - చప్పుడన్నదిలేనిది । తప్పుతా కులుబలుకుహీనకు-తర్కులకుఅదిలేనిది॥౨౪॥ అంతరంత రమేమిలేక - నిరంతరముతానైనదీ । వింతలేమియులేక అది - ఆద్యంతశూన్యంబైనదీ ॥ ౨౫ ॥ ఇందుఅందును యెందుజూచిన - అందెతానై యున్నదీ । సందులేకను యెందుబోకను-అందిపొందికలేనిదీ ॥ ౨౬ ॥ ముద్రఆపో జ్యోతి - ఆరుమూర్తులాశలులేనిది । భద్రమైఅతిగో ప్యమైనది - భావగమ్యంబైనదీ ॥ ౨౭ ॥ వేదశాస్త్రపు రాణములకది - వేద్యమెన్నడుగానిదీ। వాదభేదముజేయు మూర్ఖుల-వశముగాకనెయున్నదీ॥౨౮॥ చిక్కులేకసనా తనంబై-చిత్రమెన్నడులేనిదీ । ద్రుక్కుదృశ్య వివేకులకు అది-దూరమైతానున్నదీ॥౨౯॥ నిద్రహారము లేనిదీఅది- నీవునేననరానిదీ । యెదురుబడివాదించెవారికి-యెన్నటికి అదిలేనిదీ ॥౩౦॥ పట్టువిడుపులులేనిదీఅది -పరమరహితం బైనదీ । గుర్తుమీరినవారికెవ్వెడ-గురుతులేకనెయున్న దీ ॥౩౧॥ శూన్యమెన్నడుగానిదీ-పరిశుద్ధమైతా నున్నదీ । మాన్యులై చరియించుశరణుల- మార్గమైతానున్నదీ ॥ ౩౨॥ తనుమనంబులులేనిదిఅది - తత్వమనియనరానిది । తనకుతానెనిరామయంబై - తానుతానై యున్నది ॥ ౩౩ ॥ కార్యమేమియులేకసర్వము-కల్పితంబదిగానిది । ఆర్యుల ముమీమనేటివారి-కసాధ్యమైతానున్నది॥౩౪॥ అంగత్రివి ధముగానిదిఅది-సంగరహితంబైనది । లింగషడ్విధభావ

లీలల-లీనమెన్నడుగానిది ॥౩౫॥ భావలింగముగానిది-ని
ర్భావమెన్నడులేనిది। సావయమునిరవయముగాకను-స్వ
గతభేదములేనిదీ ॥౩౬॥ యుగయుగంబులకందరానిది -
యుక్తియుక్తముగానిది । త్రిగుణరహితంబగుచుఅంతట-
త్రిపుటిభంగంబైనది ॥౩౭॥ నిరాకారాకారములకది-నిల
యమనరాకున్నది । నిరాధారాధారులకుఅది-నిరాధరం
బైయున్నది ॥ ౩౮ ॥ సృష్టికల్పనలేనిదిఅది-సూక్ష్మరూప
ముగానిది । వ్యష్టిసమిష్టికనంతరంబై -వేదవాదములేనిది॥
౪౦॥ వాచగోచరమైనదిఅది-లోచితోచకయున్నది । ఉ
చ్చనీచములేనినిజగురు-సూచనకులోనైనది ॥౪౧॥ అచల
మన్నదిలేనిదిఅది-అహంబ్రహ్మముగానిది । సచలమైచెడి
పోయ్యేవారికి-చాలదూరంబైనది ॥౪౨॥ కామరహితము
నేమరహితము-ప్రేమరహితంబైనది । మామతమెదొడ్డ
దనియే-మానవులకదిలేనిది ॥ ౪౩॥ ఒకటివున్నదనేదిలేని
ది-వకటిమొక్కటిగానిది। తగనగుంధతిఠానసేసాంప్ర-దా
యకులకదిలేనిది ॥౪౪॥ కాకకావలెనన్నసూచన-కలదు
లేదనరానిది । లోకవాసనవిడువనేరని-లోకులకుఅదిలేని
ది ॥౪౫॥ అక్షరాక్షరతీతమైనది-ఆత్మభావనలేనిది । లక్ష్య
శూన్యంబైనవారికి-లక్షణంబైయున్నది ॥౪౬॥ నిత్యమైన
దినిరుపమైనది-నిర్వికారంబైనది। సత్యాసత్యము రెండుగా
నిది-స్వల్పమతులకులేనిది ॥౪౭॥ ముట్టరానిదిపట్టరానిది-
మూలమెన్నడులేనిది । బట్టబయిటనెవున్నదిఅది-ప్రాప్త
మెవరికిగానిది ॥౪౮॥ ఉన్నదన్నదిలేనిదిఅది-వూహాపోహ

లులేనిది । కన్నవారికిలేకయున్నది-కానబడితాగానిది ॥
౪౯॥ తోడులేనిదినీడలేనిది-తోడుతోడనెవ్వున్నది । జాడ
దెలియనివారికినిఅది- యేడజూచినలేనిది ॥౫౦॥ బోధసా
ధనలేనిదిఅది-బోధరహితంబైనది । సాధుబోధలగోష్ఠికం
దక-స్వాదః-కంబైవున్నది ॥౫౧॥ ఇష్టమంన్నదిలేనిది- అ
దిశిష్టమెన్నడుగానిదీ । అష్టమూర్తులకీవలావల - అంత
మైతానున్నదీ ॥౫౨॥ ఊరులేనిది పేరులేనిది- పేరులేకనె
యున్నది । దారిదప్పిచరించుదుర్గుణ-తామసులకదిలేని
ది ॥౫౩॥ పంచవింశతిఆత్మగానిది - పంచబ్రహ్మలులేనిది ।
ఆదిసన్మునివరులకెల్ల- నభేద్యమైతానుంన్నదీ । వేదమత
శిద్ధాంతులకుఅది- వేద్యమెన్నడుగానిదీ॥ ౫౪॥ ఏమిలేదే
మిలేదనియే-దేమిలేకనేయుంన్నదీ। యేమిలేనిదిలేకనేతా
నేకమెంన్నడుగానిదీ॥౫౫॥ తాననేయెరుకేమిలేనిది-ధర్మా
ధర్మముగానిదీ । తాననేఅద్వైతవాదుల- తరముగాకనె
యున్నది ॥ ౫౬॥ మనసులేనిదిగనుకఅది-అమనస్కమన
రాతుంన్నదీ । ఘనమనోహరరాజయోగుల - కలవిమె
న్నడుగానిదీ ॥౫౭॥ ఇతరమెంన్నడులేనిదిఅది- యింత్ర
మెంత్తనరానిది। పతితులై విలశిల్లుమూర్ఖుల-గతికిదూ
రంబైనది ॥౫౯॥ సకలశాస్త్రపురాణములకది-నికరమై
తానున్నది । శుకులవంటివిరక్తులకుఅది- సూచనెన్నడు
గానిది ॥ ౬౦ ॥ మరుగులేనిదితరుగులేనిది - మంత్రతం
త్రములేనిది - ధరణిలోగురుశేవజేయనియ-ధర్ములకుఅది
లేనిది॥ ౬౧॥ యోగయోగాతీతమైసం- యోగమెన్నడు

లేనిది - రాగద్వేషములేనివారికి । లక్షణంబై యున్నది॥
౬౨ ॥ కర్తిలేనిదిబలిమిలేనిది - కలతలెన్నడు లేనిది ।
కులముజాతిసుప్రతీతులకుఅది-గురుతులేకనెయున్నది॥౬౩॥
గతియులేనిది మతియులేనిది - రతియులేకనెయున్నది ।
యితరమైచరించువారికి। అంతరమైతానున్నది॥౬౪॥ ఎం
నుజూచినవున్నదిఅది - నెందులేకనేయున్నది । సంపు
లేకనుమెందుబోకను - అందిపొందికలేనిది॥౬౫॥ ఒప్పు
తప్పులులేనిదిఅది- స్పృహాభావనగానిది - చెప్పచూపగ
రానిదిఅది । చేటులేకనెయున్నది॥ ౬౬॥ మూలమాయ
కుమూలమగు- త్రిమూర్తులకులోగానిది । కాలనేమము
లేకఅది । బహుకాలమదియైయున్నది ॥ ౬౭॥ క్షేత్రపా
త్రవిరహితమైనది - జంత్రశూన్యంబైనది । క్షేత్రమెన్న
డులేకఅది-సాక్షాత్కారంబై వున్నది॥౬౮॥ఉత్తమోత్తమ
మగుచుఅదిసు - స్తోత్రముతానైనది । సత్తుచిత్తా
నందమనియే - సగుణబ్రంహ్మముగానిది॥ ౬౯॥ వర్ణరూ
పముగానిది - షడ్వర్ణ మెన్నడుగానిది । కర్ణనేత్రము
లొత్తిచూచిన - కళలకందగరానిది॥ ౭౦॥ ఇష్టమున్నది
లేనిది - వుచ్ఛిష్టమెన్నడుగానిది । అష్టమూర్తులకీవలా
వల - అంతమైతానున్నది॥ ౭౧॥ యోగయోగాతీతమై
సంయోగమెన్నడులేనిది- రాగరోషమదాంధులకు । నది
రహస్యమైతానున్నది॥౭౨॥ సత్యాసత్యము రెండుగానిది-
సతముగాకనెయున్నదీ । ప్రత్యగాత్మశిఖోహమనియే।భవ
వికారములేనిదీ ॥౭౩॥ గద్యపద్యములాదిగాగల - కావ్య

కల్పనలేనిదీ । మధ్యపానముసేయువారికి- మధ్యమైతాను న్నదే ॥ ౭౪ ॥ సకలబ్రహ్మాండములుతనలో - జాడదెలియకవున్నది । సకలదేహములేనివారికి - సకలమైకలశున్నదీ ॥౭౫॥ లక్ష్యభేదములేనిదీ-నిర్లక్షులక్ష్యంబైనదీ । అక్షరాక్షరదోషరహితం - బన్నదెరుగకయున్నదీ ॥ ౭౬ ॥ నిరాకారాకారములకది - నిలయమనరాకున్నది । నిరాధారాధారులకుఅది - నిరాధారంబైనది ॥౭౭॥ మీసమేమనరానిదిఅది-వారునేననరానిదీ। మారుజన్మములెత్తువారికి - మరుగుపడితానున్నదీ ॥౭౮॥ త్రిగుణముల తాకానిది - అదితీవ్రవశాంతముగానిది । గగనపంచకశూన్యమైనది - కండ్లకగుపడకున్నది ॥౭౯॥ ఒక్కటైన నుచింతలేనిది - వకటిరెండనరానిది । వక్కటై సమస్తమునకది-వకటిగాకనెయున్నది॥౮౦॥ గురువుశిష్యులమనియుపోయినగురుతులేకనెయున్నది - నడుదెలుపుట యేమొకా - యిదినాకునీకనరానిదీ ॥౮౧॥ చిక్కదెవరికి = దక్కదెవరికి । చిక్కిచిక్కకయున్నది - యెగ్గుతగ్గులనెంచువారికి । యెచటజూచినలేనిది ॥౮౨॥ తెరకుయీవలతెరకుఆవల - తెలియలేకనేవున్నది । సరకుసేయకచూడుమరి - అరిచేతిలోతానున్నది ॥౮౩॥ ప్రజ్ఞలేకనెయున్నది - అదిప్రకటమెన్నడుగానిది । యజ్ఞక్రతువులుయెన్నిజేసిన - యెన్నటికినిఅంటనిది ॥౮౪॥ బయలుహూపంబయిన యీపరబ్రంహ్మ వాసనలేనిది - బయలుఅయిదిటిమీదిది - నిబయలు తాననరానిది ॥

౮౫ ॥ నాదబిందుకళలమూటికనాదియనరాకున్నది । వేదమతశిద్ధాంత్తములకదివేద్యమెన్నడుగానిది ॥ ౮౬ ॥ సత్యజ్ఞానమనంత్తబ్రంహ్మము - జాడలేకనెయున్నది । కృత్యమెన్నడువిడువజాలని - క్రూరులకుఅదిలేనిది ॥ ౮౭ ॥ నీలఘూంబకు - ఆలయంబై నిజమునిజమైయున్నది । రాళ్లపూజలుశేయువారికి - రహస్యమైతానున్నది ॥ ౮౮ ॥ మూలమేమియులేనిది - అదిమూఖులకుకన రానిది మేలుమేలైయుండు - సద్యోన్ముక్తితానై వున్నది ॥ ౮౯ ॥ అల్లమా ప్రభువులకు - నాలీలన్నదేమియులేనిది । మెల్లలోకములందుఁయెవరికి - యెరుకలేకనేయున్నది ॥ ౯౦ ॥ విశ్వదాభిరామవేమన - విడువనేరకయున్నది । విశ్వమందునకొందరికి । అదివిమలమైతానున్నది ॥ ౯౧ ॥ పసువుగాయిది - కృష్ణమూర్తికిపాలిదైవంబైనది । గురుకబీరుకుయెరుకకెరుకై కుదిరికుదురై యున్నది ॥ ౯౨ ॥ సారెకునుసంసారవారధి దూరువారికి లేనిదీ - మీరుసాహేబునూర్ మహాంమ్మదు-గారినెడతెగకున్నదీ॥౯౩॥ కలియుగంబున-మాయ - కాపుర కలికిమూలముగానిదీ । అలకిమహాంమ్మదుగారికిని। అది అట్లుబాయకయున్నది ॥ ౯౪ ॥ ఉండిలేనిశరీరమందునవున్నదనరాకున్నదీ । నిండి అంతటనిల్కడెరుగకనిజమునిజమైవున్నదీ ॥ ౯౫ ॥ చెన్నపట్టణావైపురీ-వీశాఖపట్టణమాదిగా। వున్నయెదశివయోగగురులకునున్నతంబైయున్నదీ॥౯౬॥ దొంగబాటలుగానిది-అదిదోషరహితంబైనదీ । లింగధారులవదుగులకు - అది

లీనమెన్నడుగానిదీ ॥ ౯౮ ॥ చదువువారికి విన్నవారికి -
చాలుచాలై యున్నదీ । కొదువలేనిది-గనుక అదిరతికో
ర్కెలేమియులేనిదీ ॥ ౯౯ ॥ షట్సమాధులకందరానిది-
సమరసైక్యములేనిదీ । షడుస్థలంబులుగానిది - తనసరికి
సరిసరిగానిది ॥౧౦౦॥ అచలభక్తశ్రేణికెప్పుడు- ఆశ్రమం
బై యున్నదీ। సచలమైచెడిపొయ్యెవారికి-జాడదెలియకవు
న్నదీ॥ ౧౦౧॥ మతములేనిదీ-వ్రతములేనిది।మహిమలేమి
యులేనిదీ-సతతమునుశివరామదీక్షిత-సమ్మతంబై యున్న
దీ॥౧౦౨॥పరమపదమనరానిది-అదిపరమరహితంబైనదీ
పరమారాధ్యులగురునికృపగల-భక్తులకులోనైనదీ॥౧౦౩॥
ఫలితమైగిరినాధునకునెడబాయకనుతానున్నదీ। కలతవా
క్యముగాదుయిది-గురుకరుణకారణమైనదీ॥౧౦౪॥అణుమ
హత్తనరానిది-అదిఅతివినోదంబయినది।ప్రణవమహాధ్వ
నులందుచిక్కనప్రభువులకు-అదిలేనిదీ॥ ౧౦౫॥ ఆదిఅంత్యా
ములేనిదీ-అదినాదుబిందువుగానిదీ।కాదుకాదనలేదులేద
నకర్తలేకనెయున్నదీ॥౧౦౬॥ వేదసారాతీతవిమలవిచారు
లకేనిజసాక్షదీ।శ్రీధరులశేవించికనేశివ-రామదీక్షితవరుల
దీ॥౧౦౭॥కంబలూరప్పయ్యామంత్రికికరుణదీక్షితపరమదీ ।
ఆ - కంబలూరప్పయ్యనొసగెనుఘనుడుతనశిష్యునకదీ ॥
౧౦౮ ॥పరశురామవంశశీతా-పతికి।దొరికెనుపదవదీ-సరస
మతియునిభాగవతశ్రీకృష్ణు-కుపదేశంబదీ॥౧౦౯ ॥ఏమిజెప్ప
దుపరమగోప్యముమెందుదోచకయున్నదీ । యేమిలేకను
యేమిగాకనుయేమొ-యేమనరానిదీ॥౧౧౦॥

శ్రీమద్భాగవత శ్రీకృష్ణదేశికప్రభు మహారాజులవారి కృతం.

౧౨. ద్వాదశవిధబోధలు.

౧. విశ్వోద్భవస్థితిప్రళయాష్టకం.

సీ॥ జగదుద్భవస్థితి సంహారములు మీకు తెలిపెదవి
నరయ్య తెల్లమిగను । జనులారసాధన సంపద్విశిష్టులైన
చ్ఛిష్యవరుఁడొక సద్గురునకు । జేయవలసిననాల్గు శుశ్రూ
షలొనరింపుచుండి వాడడిగె బ్రహ్మాండమెట్లు । జన్మించి
వర్ధిల్లదంన్మస్థలమునకు జేసునోయిది దెలియజెప్పుమ
నుచు । వినయమున మ్రొక్కిలేవక వేడుచున్న। జూచికరు
ణించిభక్తికిచోద్యమంద్రి । తెంప్మి తెల్పెదనని వానిలేపనె
త్తి । త్రివిధదీక్షలుగావించ్చి తెలుపసాగె ॥౧॥

సీ॥ వినుమునీవడిగిన విశ్వోద్భవస్థితి ప్రళయముల్ వి
నుపింతు బ్రహ్మమందు । బ్రహ్మమహామన్మను పలుకు లేని
దెకల్గిపురుష ప్రకృతులయ్యుత్పత్తి జేశె । ముగురుమూర్తు
లవారి మూడులోకములను పుట్టించి రక్షించిపాలియజే
యు । చంద్రుఁడీలోకములంద్రాల్మకర్మవశంబున పిండము
ల్ జననమగుచు । జనునుకర్మక్షయంబైనమునుగగనము ।
వంహ్నిపవనజలావనుల్ వరుసబెట్టి । స్వాంశములతోడనే
గుస్వస్థానములకు। వాటిసంబంధులేస్తురువాటికొరకూ॥౨॥

సీ॥ శ్వాసలాశైనను జరుగునొక్క విఘుడియ యవియా
రుపదులైన నగునుఘడియ। యవిరెండుముప్పదులైన న
హోరాత్రమానది మూడునూల్గరు వదరుగ । నగు

వత్సరముమూడులనలువదిలక్షల యిరువదివేలవ్వియెంచి
చూడ। నైనయుగములునాల్గానవిరెండువే లరిగిననొక
దినంబగునజునకు। నతడువైమూల్లరుగ విష్ణుకగునుఘడి
య। శంభునికిహరివైనూల్లుజనిననగువిఘడియ। శంభు
డువైమూల్లుగడునశక్తికగునరవిఘడియ।యిదెనువిూ
కాలగణనా ॥3॥

గీ॥ ఎవరిశతవర్షములు వారికేగవారు । మేనికెడ
బాశితిరిగి జన్మింతురట్టి । శక్తులకులెక్కలేదాత్మ జల
ధియందు । వీచికలచందమున నున్భవించిచనునూ ॥౪॥

క॥ వసధిప్రవాహమునలెమన । కనులకుగనుపించ్చిన
ట్లుగాన్పించుజగ । జ్జననంబాత్మలో మృషయని । కనువా
రికిప్రళయ పంచకములేదెపుడుఁ ॥౫॥

గీ॥ జీవశివులనషుప్తులు జీవశివుల । తనువిసర్జనము
లు మహత్తత్వసృష్టి । లేనెలేదనిగురునిచేతానెరుగుట ।
ప్రళయపంచకమిదియెపోభక్తియుక్తా॥౬॥

క॥ అనవిని శిష్యుడుమునుపటి । తనమదిసంశయ
ముబాశితానుండెనుయే । మనుజులుయిదివినిచదివిన । జ
ననస్థితినాశములను జెందరువారల్ ॥౭॥

గీ॥ పరశురామవంశ భవునిసీతారామ । గురునిగొ
ల్చియిట్టిగుట్టుభాగ । వతులకృష్ణు డనెడివసుధామరుడు
దెల్పు । కొనియెబోధలెవ్విగోరబోశా॥౮॥

ఇదిశ్రీమద్భాగవతకృష్ణవిరచితవిశ్వోద్భవస్థితిప్రళయాష్టకంసమాప్తం.

॥౨॥ హంసనంచార చతుష్కం.

సీ॥ హంసనంచారప్రశంసమీరిదితెల్పు విసరయ్యజను లారమనసుబెట్టి। యొకశిష్యవరుడు దేశికచక్రవర్తిని। గని ప్రశ్నజేసెయీకాయమందు। హంసచరించునంచనవింటి నవిదెల్ప వలెనన్నవినిగురువరుండనియె। యొకదినంబునిరువదొక్కవెయ్యియాన్నూరునూల్లు దిరుగుగుదమూదిగాను। గుదమునను గుహ్యమున నాభికుహరమందు। హృదయకంఠాక్షి మూర్ధ్నలవదలకారు। నూరులార్వేలునరువదినూరులారు। వేలువెయివెయ్యి వెయిమాల్లు వేసరిలక ॥౧॥

సీ॥ తెలియుమాధారస్వాధిష్ఠానమణిపూరకనాహతవిశుద్ధకమలములకు। మీదనాజ్ఞేయమామీదసహస్రారముందునచటనేలుచుందుదొరలు। హేరంబవాక్పతిహరిహరజీవేశగురువుల్లధ్వంబులక్రమముగాను। నాల్గారుపది మూడునాల్గుబుపదియారు రెండులైయుండునుదండిగాను శక్తులక్షరములుభూతసమితిబీజ। ములుదిశలుకాంతులుముఖముల్ మొదలైనవి। గలవనేకములవియన్ని గణన జేసి। పెంచలేదిందుముచ్చటపెరుగుననుచు॥ ౨॥

క॥ అనిగురుడుపదేశించ్చిన। వినిశిష్యుడుసంతసమునవిస్మితుడగుచుం। వినుజనులత్యానంద్దం। బుననట్లనెపొందగలరుబుధనుతులగుచుఁ ॥౩॥

గీ॥ ప్రేమతోడపరశురామసీతారామ। గురుడుదెల్పహంసనెరిగిభాగ। వతులకృష్ణుడనెటివసుమతీసురుడది। వదలడయ్యెమదినిముదముజెంద్ది ॥౪॥

ఇతిశ్రీమద్భాగవతకృష్ణవిరచితహంససంచారచతుష్కం సమాప్తం,

3. దృగ్దృశ్యవివేకచతుష్కం ॥౪॥

సీ॥ దృగ్దృశ్యములరెంటిదెలిపెదవినరయ్యగురుమూ ర్తితనశిష్యవరుసిప్రజ్ఞ । గనగోరిశబ్దాదులనెరుంగువారె వ్వరనిన శ్రోత్రాదులంచనిమెవాటి । గనెటిదో మనసు యామనసునొబుద్ధి బుద్ధినిబుద్ధియని తెల్సుకొనినవాడు । కలడొలేడొచూడుకలడుకల్గితెవాని నెరుగునాయివియం న్నినెరుగవివిటి । నెరుగునతడతడెవ్వడోయెరుగదెల్పు । మనిననతడవునీవనేననిననీవె । యనుచుదెల్పినవినిబ్రంహ్మ మనగనేదో । తెల్పగదవయ్య మదినాటదేశికేంద్రా ॥౧॥

క॥ అనవినియుదధినిబుట్టిన । ఘనవీచికబృందమంద్గు కెమలముప్యాపిం । చ్చినమాడ్కినీవెత్రిజగం । బుననిండి నబ్రంహ్మవరసిబుద్ధినెరుగుమీ ॥౨॥

క॥ అనియీరీతినిబోధిం । చ్చినశిష్యవరుండుసంత సించ్చెనుయీబోధను । విన్నకంన్నమనజుం । డనిశముత నరూపునెరిగియానంద్దించుర్ ॥౩॥

సీ॥ ప్రేమజేసిపరశురామసీతారామ । మూర్తిదృక్కు దృశ్యములనుదెల్ప । కేరిభాగవతులకృష్ణుడువినిదృక్సవ । రూపమేనటంచ్చురూఢిజెంద్దె ॥౪॥

ఇతి శ్రీమద్భాగవతకృష్ణ విరచిత దృగ్దృశ్య వివేకచతుష్కం సమాప్తం ॥3॥

౪. మహావాక్యవివరణపంచ్చకం ॥౫॥

సీ॥ వినుడిమహావాక్యవివరణజనులారగురుమూర్తినో
కశిష్యవరుడడిగిన । నామహావాక్యములవిటియంన్వయ
మునువినజెప్పెనీవునీతనుచతుష్క । మునుగూడిత్వంపద
మునకర్థమీశ్వరతనుచతుష్కమతండుతత్పదార్థ । మిరు
వురిదేహంబులిద్దరిగుణములు తొలగించ్చి చూచినతుదప
దార్థ । మానుయీమూడుతత్వమస్యనెటివాక్యము। య్యెనీ
గుణములుకొద్దివధికమామహా । త్మునిగుణములుయిద్దరి
యంగములను । వినుముచెవియొగ్గితెల్పదవేరెవేరే ॥౧॥

సీ॥స్థూలంబుమొదటిదిసూక్ష్మంబురెండ్వొదికారణంబు
తృతీయ్యకాయమగుమ । హాకారణముతుదదగునీకుని
శునికివిరాట్టుతొలుకాయమవలిదగు హి । రణ్యాగర్భుం
డుకారణముప్రకృతిసర్వసాక్షి నాల్గవదగుసత్యమివిటి ।
తోటివచ్చునుబోవుతొలగకెనిమిది యాత్మలునుమాతృక
లునవస్థలుగుణములు । శక్తులభిమానులునుభూతసముద
యంబు । స్థలములవలి మహావాక్యసమితియందు । దీని
యర్థంబెకలిగుంచుమానకెప్పుడూ ॥ ౨ ॥

సీ॥ అయమాత్మబ్రంహ్మయంచను వాక్యమిదికొనవేద
మందునగలదువెదకికొనుము । సామవేదంబునుజదివినత
త్వమస్యనువాక్యమగుపడువినుముమొదటి । వేదంబులో
పలవెదకప్రజ్ఞానంబ్రంహ్మయనెటి వాక్యంబుమనకెదొరు
కు। రెండ్వవవేదమందుండ్అహంబ్రంహ్మాస్మియనువాక్యమది
వెదకినగనుపడు । నింన్నివెదకంగనేటికియంన్నిగురుని ।

వద్దగల్గును శేవించ్చదిద్ది తెలుపు । ననినవినిమ్రొక్కి యా మహాత్మునికరుణను । మోదమునజెంద్దైనప్పుడా ముముక్షు జనుడూ ॥ ౩॥

గీ॥ అతనివలెనెదీనిసతతంబుమరువక । చదువుచుం న్నవినినసకలవేద । సారమెరిగిచిత్త చాంచల్యమునుమాని । నృతతిజెందుపరమగతినినిజమూ ॥౪॥

గీ॥ ప్రేమతోడపరశు రామసీతరామ । గురుడుదెల్ప వేదగుహ్యామెరిగి । పరమశాంతినొంద్దెభాగవతులకృష్ణ । భూసురుండుపూర్వపుణ్యమేమో॥౫॥

ఇతి శ్రీమద్భాగవత కృష్ణవిరచిత మహావాక్యవివరణ పంచ్చకం సమాప్తం ॥౪॥

౫. ప్రణవార్థప్రకాశికాత్రయం ॥౩॥

సీ॥ జనులారప్రణవార్థమునుసద్గురునిజేరిసచ్ఛిష్యుడడిగినసంత్తశించ్చి । వినుమనిచెప్పెజీవునికినాల్గంగ్గముల్ గల వీశ్వరునికినాల్గంగ్గములును । గలవవిలోచనకంజ్జాతమునజూడుమెరుపుతెలుపునలుపుమేఘవంన్నె । లివిజీవతను కాంత్తులెరుపులోపచ్చనతెలుపులోపల నలుపునలుపులోన।శ్యామమునునీలమంద్దునస్ఫటికకాంత్తి।గలుగునివియీశ్వరునిదేహకాంత్తులిన్ని।తనువులకుమీద శుద్ధపీతస్వరూపు । ద్వైనబ్రంహ్మంబుగలిగుండునతడెసీవూ ॥౧॥

క॥ అనిచెప్పినదేశికునకు । వినయంబునమ్రొక్కిలేచి వినుతించ్చిముదం । బునజెంద్దెనట్లుతద్బో । ధనువినుకను నృతతిజెంద్దుతద్భావమునన్ ॥౨॥

గీ॥ పరశురామవంశభవుడుసీతారామ । ధరణి సుగు
డుదెల్పదానిభాగ । వతులకృష్ణుడెరిగివదలకతలపోయ ।
దోణగెమనసునెటకుదోలగనియకా ॥౩॥

ఇతి శ్రీమద్భాగవత కృష్ణవిరచిత ప్రణవార్థప్రకాశికాత్రయం
సమాప్తం ॥౫॥

౬. పరిపూర్ణబోధాష్టమాలిక ॥౮॥

సీ॥మరియొకనాడుసద్గురునిగంన్గొని మ్రొక్కి ప్రస్తుతి
గావించ్చిపణతిబలెక్కె । భువిలోనరామడుగుశివరామదీక్షి
తుల్ వచనకావ్యంబుగనచలబోధ । గల్పించ్చెనటదాంన్ని
కరుణించ్చి తెల్పుమంచనవినిసంతోషమునగురుండు । పరి
పూర్ణమొకటిలేనెరుకనేదొకటుండుపరిపూర్ణమునెరిం
గినెరుకనువిడ । చాలునికయేమిబట్టదో సఖియయనిన ।
యచలమననేదిలేనెరుకనగనేది । యెరుకనెవ్వరు బుట్టించి
యణగజేతు । రయ్యవిస్పష్టముగబోధజెయ్యవయ్యా ॥౧॥

క॥ అనిప్రార్థించ్చినహర్షం । బునపరిపూర్ణమును
జూపిపురుషయువతులై । కనుపట్టలేని యెరుకను । కను
గొనుమనిచూపిదింన్నికలదనకుసుమీ ॥౨॥

క॥ పరిపూర్ణమనినయచలము । యెరుకనవిశ్వంబు
తనువులెరుకననేనీ । వెరుకన సంకల్పంబగు । యెరుక
నెయెరుకనుత్యజించ్చయెరుకేపోవు ॥౩॥

క॥ లేనికలమేలుకొంన్నను । తానెక్కడనిల్వనట్లుద
బ్బరయగునీ । వీనిగ్గలబోధనుమే । ల్కైననుకలవంటియె
రుకగనరాదుజుమీ ॥౪॥

క॥ పరిపూర్ణముపరిపూర్ణము । నెరకనుగురుతెరు
గదెరుకమెరుకనచలముం । మెరుగునుగురువెప్పటికీ ।
మెరుకనుగనబోకుపోనియేమిటికింకన్ ॥౫॥

క॥ వినుముపరిపూర్ణమంద్దున । తనకైతాబుట్టిమె
రుకతనపుట్టిల్లుగాం । గనబోవతనకుదానె । కనుపడదీవి
శ్వమంత్తగనుపడదుసుమీ ॥౬॥

క॥ మంత్రములురెండుగలవా । మంత్రంబులలోన
మొదటిమంత్రమచలముం । మంత్రించునెరుకనావలి ।
మంత్రముమంత్రింపుచుండుమరువకరెంటిన్ ॥౭॥

సీ॥ తలపోయుచుండుముతరుణీనింన్నెవరైనబోధించు
మనవారిబుద్ధినెరిగి । తగినవారైరేని తప్పకబోధించుతగ
నివారైరేనితగదుతెల్ప । నింన్నింన్నారీతులనేపరిక్షించ్చి
యీబోధనీకెరిగి స్త్రీబోధజేయ । తగినదానవటంచుదయ
జేసిసుజనులతోపొంద్దుసలుపుముదుష్టజనుల । పొందుకల
నైనజేయకప్రొద్దుగడుపు । చుండుమనిచెప్పితానూరకుం
డెనంత్త । జాలమాంబయసద్గురుమూలముననుగ । మెరిగి
పరిపూర్ణమునలేనిమెరుకనువీడె ॥౮॥

ఇతి శ్రీమద్భాగవత కృష్ణదేశిక ప్రభుశిష్యురాలగు తల్లావఝ్ఝుల
జాలమాంబ్బా
కోరికప్రకారం శ్రీకృష్ణదేశిక ప్రభువులవారెరచించిన పరిపూర్ణ
బోధాష్టమాలిక సంపూర్ణం.

౭. పరిపూర్ణబోధాషట్కం ॥ ౬ ॥

సీ॥ శ్రీరమాద్రైతుడౌనారాయణునిపేరవెలశిన గ్రా

మంబువిడిదిగాను । జేకొంన్నరామడుగుశివరామ దీక్షితు
ల్ రచియించినట్టియీయచలబోధ । నాయయ్యాచేతకం
బ్బాలూరి అప్పయ్యమంత్రి దావినివచ్చి యంత పరశు ।
రామసీతారామరత్నమునకుజెప్పెనతడు నేననుభాగవతు
లకృష్ణ । భూసురుడువేడదెల్పెతద్బోధమీకు । విన్నవిం
చెదవినితప్పులున్నదిద్ది । వలశినదియింతె సజ్జనవర్యులార ।
భద్రయశులారకరుణాసముద్రులారా ॥ ౧ ॥

సీ ॥ ఈసృష్టికన్న ముంన్నేకమైనిత్యమై యాద్యంత
శూన్యమైయమితమగుచు । యెరుగుట మరుచుటలేప్రా
ప్తులేనిదై ద్వంద్వత్రిపుటులనుదగులనిదై । నామరూపం
బులెన్నటికిగైకొననిదై వాఙ్మనోతీతమై వగపు మురిపె ।
మెరుగనిదై శబ్దవిరహితాకాశమై యిదియది యింతంత
యిట్టిదట్టి । దనుచుజెప్పంగరానిదై జననమరణ ములను
బొందనిదైవ్యోమమునకులోన । బైటగలదై ప్రపంచక
ల్పనకుజొరనిదై । వెలితిలేనియీవట్టిఅచలమందు ॥ ౨ ॥

సీ ॥ తనకుదానరుదెంచి తనకుదాచనులేని సంకల్ప
శోకయరణములోన । కోటిమాట్లవిచెంచుకొనువారె
వరువేరెతనువుతోజగముతోదగులుకొని । నానావిధము
లైన నామరూపములతో తననుతాగనుగొనితానెమురు
సు । సాలీమరీతినిసకలప్రపంచంబుసృజియించురక్షించు
సృక్కణించు ॥ రాకపుట్టుటతాలేకపోకచావు । లవియు
మేలుకబల్ నిద్రలగును మొదలు । లేనిసంకల్పమే తాను
నేనుమేను । లగుచువర్తించుతనవంటిమగువనుగనీ ॥ ౩ ॥

సీ॥ పెండ్లాడినీవు నాపెండ్లాము వేనునీ మగడనంచని కూడిమందిరములు। గట్టిపిల్లలగనిచుట్టరికె మొనరించివి శికిసంసారంబువిడచిగురుని। సన్నిధి కరుదెంచి స్వామి యీసంసారవేదన బడలేనువేగనన్ను। కడతేర్చుమని మ్రొక్క కరుణించి యీవృత్తబట్టబయల్ వునికిఘట్టిగాను। చెప్పినీవేమిలేదనిచెప్పెనతడు। గురుడుజెప్పిన బోధపై గురిదగిల్చి। తనసమూహముతోదర్లె తానువచ్చి। నట్టిచోటికి యీబోధయిట్టిదిసుమీ॥ ౮॥

క॥ సంకల్పజాలమనిమెడి। యంకిలిలేనట్టిచోటునరశినయంతం।సంకల్పముమాయమగుఁ। సంకల్పుజగము నిల్వజాలునెయవలఁ॥౮॥

క॥ బూటకపుగురుడుజెప్పే। తాటక తూటకలుగా మతక్షణమునయే। పాటలునిలువవుయిదివిన। మాటలు తముదామెలేచిమాయముగావే॥౬॥

ఇతి శ్రీమద్భాగవతకృష్ణవిరచితపరిపూర్ణబోధాష్టకంసంపూర్ణం॥౭॥

౮. గురుశిష్యసంవాదషోడశి॥౧౬॥

శ్రీమద్భాగవత శ్రీకృష్ణదేశిక ప్రభువులవారు - తమశిష్యురాలగు-తల్లావఝ్ఝుల జాలమాంబకోరినందున-రచించిన - షోడశీ॥

క॥ శ్రీమద్భాగవతాన్వయ। తామరసాదిత్యకృష్ణ ధాత్ర్యమరునకుం। మామకగురునకు మ్రొక్కిమ। హామోదముతోడసజ్జనానందముగాఁ॥ ౧॥

క ॥ గురుశిష్యవచనములుగా । పరమరహస్యార్థమెల్ల బల్కెదవినుడో । నరులారతప్పలెన్నక । హర్షంబీరీతి యాటలాడించుజుమీ ॥ ౨ ॥

క ॥ సారముగనిసంసృతి నిః । స్సారముగాజూచినట్టి సద్గురుమూర్తిం । జేరియొక బ్రాహ్మణశ్రేష్ఠుఁ నేరుపుతో మ్రొక్కియెదుటనిలచిట్లనియెన్ ॥ ౩ ॥

క ॥ బిసరుహభవకులభూషణ । వసుధామరవర్యవినుతవరగుణబృంధా । వసుధీశవంద్యచరణా । కుసుమాయుధశతసహస్రకోమలగాత్రా ॥ ౪ ॥

క ॥ అనివినుతిజేసినేనని । తనువునుదలపోయుచుంటి తద్దయుబ్రీతిన్ । మునుపిపుడిదినేగానం । చనితోచెను తెల్పవయ్య అతివిశదముగాన్ ॥౫॥

క ॥ నేననువస్తువమెట్టిదో । నేను విచారించి తెలియ నేరనుయీమేన్ । దేనబుట్టినదోయెఱుగను । ధీనుతమద్గురువరేణ్యాదీనశరణ్యా ॥ ౬ ॥

సీ ॥ అనిపల్కవినిగురుండాపెతోనిట్లనె భూతక దంబముచేబొడమెస్థూల । తనువుదృశ్యంబగుస్తంభంబువలెనీకు కనుకయీదేహంబుగావునీవు । అన వినియయ్య నేనదిగాకమరియేమ్యపంచకృతనులైనపంచభూత । ములజనించ్చినలింగమును నేననెటిభ్రాంతిదగిలె నీవదిగావు దాంన్నిబాయు । మనదానివిడిచినేననెటిదేమనియంన్న నీవునీవయ్యుండినిన్నునీవు । యెఱుగబోవుటకారణమెఱు

కసనిన।నదిమహాకారణముపీటినరయుదీవు। అవియునిన్నె
రుగలేవనియనిన్రమొక్కి । చేతులుమొగిడ్చిప్రస్తుతుల్
జేశిజేశి ॥౭॥

సీ ॥ పంచభూతములెందు ప్రభవించెననవిని యాత్మ
లోనేనాత్మననెటిదొకటి।గలిగెమహత్తత్వమలమహాతత్వ
ముకుదయించెనొకగుణక్షోభిణియది । చెలగినసత్వాదుల
సృజియించె తామసగుణము కంబరమను కొఋకతనికి ।
హాయువాయువందనలమందుదకంబుబోడమె నాయుదక
మందు । భూమియీయన్నిటికివిరాట్పురుషుడతడె। స్థూ
లతనువమ్యోశివునకుసూక్ష్మమఖిల । దేవతానీకమమ్యో
నాదేవవిభుని । కతనికారణతనువుప్రకృతిసర్వ। సాక్షినా
లవదేహమాసఖియవినవె । ౮ ॥

గీ ॥ అష్టతనువులవర్ణము లష్టగుణము । లష్టమాతృ
కలష్టాభిమానులష్ట । నిలయములుగలవవితమ్మునిన్నెరుగ
వు। యిన్నిటినినీవెమెరుగుదు వీవెనేనూ ॥ ౯ ॥

సీ॥ అణుమహాచైతన్యమవ్యయ మవ్యక్తమజమచల
మనంతమాత్మవీవు । అనవినికర్తృత్వమాత్మదోతనువు
దోపాపపుణ్యద్వయఫలమెవరిదో । తనువుననెట్లుచైతన్య
ప్రవేశమో ఉత్పత్తినాశంబులే తనువువా । యిన్నిటినెరి
గించుమన్ననాగురుడనె ఖరకరదీపప్రకాశములను । జను
లుతమతమస్వప్రయోజనములన్ని । జేయరవిదీపములు
వాటికాయసాక్షు । లట్లనీతేజముననుయీయంగసమితి।
కార్యములుజేయజూతువకర్తవరయా ॥౧౦॥

గీ॥ అరుకుడుదయింపగనిపశుఘ్నావనీసు। రులోనరిం
చినపనులసూర్యుడు స్పృశించు। నట్లునుకృతాఘములను
నీవంటవంగ।మెఱుగదవిటినిజడముదానెల్లెరుంగూ ॥౧౧॥

సీ॥ అనుభవింపుచునుండునజ్ఞాని యపుడుబాబుచ్చిని
గనిపశిబాలరుఘుడశి । నట్లుకుంమ్మరిజేయుకోట్లబానలయం
డుగగనంబుజొచ్చినగతినియాత్మ।జొచ్చుతత్వములలోవొ
చ్చిఘటోదకమునఘటముదొలిగినవనజహితుడు।జావలేద
ట్లాత్మజావడీదేహంబువిచ్చిపోయినన్నైదువిధములైన।ప్రళ
యములుగలవందులోప్రళయయుగము। పిండమందుండు
రెండుబ్రహ్మాండమందు । గలిగియుండునుగురునిచేగలుగు
నొకటి।ప్రళయమనుమాటమృషసుమీపద్మనేత్రీ ॥౧౨॥

గీ॥ అత్మపురుషాద్యుపాసనలాదిమైన । వెన్నొకల
వాత్మనెఱుగుటకన్నిటందు । యెక్కువైనట్టి దీబోధ పె
కుపలుకు । లేలనామాటనమ్మితెచాలుచాలు॥౧౩॥

క॥ అనిశమునీవీబోధను । మనమునమేమారబోకు
మతివిభ్రమచే । మునుపటిమాయనుమెఱుగవె । నిను
నీలోనిలువనివమునిశ్చయముజుమీ ॥౧౪॥

క॥ అనిబోధించెనుదేశిక । జనపతితద్బోధనమ్మిజాల
మదొలగెన్ । జననమరణములకట్లనె । వినునృతలికిమా
తృగర్భవేదనయణగున్ ॥౧౫॥

క॥ తల్లావర్ఘులజాలము। యుల్లంబీబోధమీాదయుని

చియితరమా । చిల్లరబోధలవిడిచెను। బెల్లముదినువాడు చేదుబెట్టునెనోటట ॥ ౧౬ ॥

ఇతి గురుశిష్యసంవాద షోడశీ సంపూర్ణం॥౮॥

౯. బృహద్వాశిష్టబాణం ॥౫॥

సీ॥ శ్రీమద్రమాసుంద్దరీమనోహరుడగు నారాయణాభిధానమునవెలయు । గ్రామనివాసియారామడగుశివరామదీక్షితుల్ తనశిష్యశీషుకొరకు ।వచనకావ్యంబుగనచలబోధయొనర్చెనందులోగల యర్ధమంత మీకు । వినజేతువినరయ్యజనులార వొకశిష్య వరుడు సద్గురునకు వందనములు । జేసితద్బోధనడిగినజెప్పెనిట్లు । సర్వగతముసునిత్యంబుస్థాణువచల । మునుసనాతనమునసంత్తమనజమనహ । మైనయీవుత్తిబట్టబయలంద్దులేన్దే ॥ ౧ ॥

సీ ॥ నీనాస్వరూపమైనిఖిలప్రపంచమై నేనునీవనినన్నునిన్నెరిగెటిదై ।కారణములేనిదై కార్య కారణములు రెండుదానెయై వెలశియమిత । వేదముల్ గల్పించి భేదములనుజెందికలిమిలేముల సుఖకష్టములను । పుట్టుచావులరెంటిబొంనుచు నానావికారియై మాయనంజేరియడుగ । నేనుతనమీదివస్తువునిదుగొచూడు । మనినసవినయమునదానిగనిస్వకీయ్య । చిత్రములతోడ నిలువక చేరెనపుడు । తానువచ్చినచోటుకుతక్షణమునా ॥౨॥

క ॥ మేలుకగాథాసుప్తిని । మేలీలంవచ్చినిలిచి మేగునెనేనుం । ఆలీలవచ్చిపోయెను । నేలే నటువంటిచోట నిజగురుకరుణా ॥ 3 ॥

క॥ అనిగురుడీరీతినిదెల్పినవినిశిష్యుండువానివిధమున
యీబోధనుజెందెదీనిప్రేమను । వినువారలువారివలెనె
వెలయుదురుజుమీ ॥ ౪ ॥

సీ॥శివరామదీక్షితుల్ జెప్పకంబ్బాలూరియప్పయ్యామం
త్రియీయాయచలబోధ। వినిపిల్చివినజేశెతనశిష్యుడగుపరశు
రామ సీతారామరత్నమునకు । వాగునేనను భాగవతకృ
ష్ణుడదిగోరబోధించిరతనికాబోధనతడు । కలలోని వాడు
మేల్కనినతాలేనట్లు యీప్రపంచంబుదానేమిలేక । పా
మువినినిల్చ్చపై మాటపలుకరాదు । చేటులేనట్టిచోటపై
కూటమంత్ర । వినుడియుళ్లక్కియిదియైన వెదకిచూడ ।
నెందుగనరాదుసరెకదాయిదెసరిసరీ ॥౫॥

ఇతి శ్రీమద్భాగవత శ్రీకృష్ణవిరచిత బృహద్వాశిష్ఠబోధం
సమాప్తం ॥౯॥

౧౦-అచలబోధాషట్కం ॥౬॥

సీ॥ వినరయ్యజనులారవినజేతుశివరామదీక్షితుల్ జేశి
నతెనుగుబోధ। లోగలయర్థంబునేగంట్టిపరశురామసీతా
రామరత్నమునకు । శేవజేయుచుప్రియ శిష్యుడనైభాగ
వతకృష్ణుడను పేరవసుధమీద। వెలశితియీబోధవృత్తాం
తమెఋుగక నంబరబోధనియపహాశించ్చి । వినరుకొండ్డరు
వినకుంన్నవిలువదిగునె । వకమహాత్మునిగనిశిష్యుడొకడడి
గిన । నతడువానినిజూచియిట్లనిమెదీని । వినుమునామా
టమీదనీమనసునిలిపి ॥౧॥

సీ॥ అహామనేదానినియంట్టనిజముదా నవికారిగనుక

నేనన దులేని। అహాము నేమాటత దవికారినెరుగదా య
వికారిలోజేరియాడుచుండు। యిదెపంచ్చభూతాల నేవు
తోనీనిన తల్లితల్లినిగంన్నతల్లిదండ్రి। అవికారియొకటుం
న్నదని తెల్సికనిదానిలేనినేలేనని తానెరిగిన। నేనునిలచుం
డ్డదదిబోవదానివెంట్టు। దానిసంత్తతియేగునతక్షణమున।
మొదటిదచలంబురెండోది మొదలులేని। యట్టియీగురు
తెరుగుమేననివచించ్చి ॥౨॥

క॥ అనహామునకహామునకుసు। ప్తినిమేల్కానుదీటుజే
శివిను మహామునుమే। ల్కానురెంట్టిదీశివేశిన। ననహాము
గాఢాసుషుప్తులాపైనిలుచుర ॥ 3 ॥

సీ॥ మొదలులేక నెవచ్చిమొదలై ప్రపంచంబుపుట్టించి
రక్షించ్చి పొలియజేయు। నిదియెమూలం లేనియీగురు
తెరిగేశరీరంబు దానవికారియైన। యీవుత్తబయలేవుం
న్నదందునేలేననిగుర్తెరిగి లేకయుంన్న। దానితోడేపోవు
దానిప్రపంచంబు మిగులదంబరమైనమిగులునట్టి। వస్తువ
చలంబునిత్యంబు వాస్తవంబు। సర్వగతమజమవికారిస్థా
ణువెరుక। మనువులెరుగనిదింతైనమరుగులేక॥ నిబిడమై
య్యుండియున్నదినేనుగాన్ది ॥౪॥

క॥ అనిగురువరుడెరిగించ్చిన। వినియతడాబోధజెంద్దె
వేద్యానుయీబోధనువింన్నకంన్ననరుల। ట్లనెతద్బోధార్థ
మబ్బియహామనరుజుమీ ॥౫॥

గీ॥ ఉంన్నదానిలోన వుల్వులై ట్యాట్టి। గురువరుం

డుశిష్యవరుడువారి। బోధ నేనుమీకుబోధించ్చినదిమీర ।
లేనుశక్త్యశక్తి తానుశక్తి ॥౬॥

ఇతి శ్రీమద్భాగవత కృష్ణవిరచిత అచలబోధాషట్కం
సంపూర్ణం ॥౧౦॥

౧౧. గురుశిష్యసంవ్వాదైకాదశకం ॥౧౧॥

సీ॥ శ్రీమద్గురు పరశురామ సీతారామమూర్తినిధ్యాం
న్నించ్చిమ్రొక్కివినుతి । జేశిచేశెదగురు శిష్యసంవ్వాదం
బువినరయ్య జనులార వేద్కతోడ । సాధనచత్వారిసంప్ప
ద్విశిష్టుడై శిష్యుండునాల్గుశిశ్రూషణములు । కరుణారాగు
రునకుగావించ్చియొకనాడు నేను మేననుకొంట్టినేటిదనుక ।
యిపుడు వేరనితోచెను యీశరీర । మెట్లగలిగెను నేననసే
మిటిదియొ । తెల్పగదవయ్యయిదిలెస్సదేశికవర । పరమ
కారుణ్యరసపూరభవవిదూరా ॥౧॥

క॥ అనిప్రార్థించినవినుమని । తనహస్తముమస్తకము
నతగనిడిబోధిం । చ్చెను భూతకర్దమంబున । గనుపడు
యీస్థూలతనువుగలిగెనుజడమై ॥౨॥

క ॥ ఇదినీవుగావుదీనిని । వదిలిసుఖంబుండు మనిన
వాడిట్లనియెా । యిదిగాకను నేనెవడను । వదలక వేవేగ
దెల్పవలెననతడు ॥౩॥

సీ॥ వినుముయీదేహంబు విడచియపంచీకృతముతై
నపంచభూతములవలన । గలిగినయీసూక్ష్మ కాయంబు
నేననితలపుచున్నాడవుదానిబాయు । మననదిబాశినేన

ననేమియనియున్న నీవునీవైయ్యుండినేనెవడనో। యను కారణశరీరమునుబట్టియున్నావు తలగియీదేహంబుదల పకుమన। వినిశరీరత్రయమునునేవేరెవేరె। యెరిగితెలు సుకొనేటియామెరుకననిన।నవిమహాకారణముదానికవల నున్న। వాడవీడనితెల్పినవాడుమ్రొక్కి॥ ౪॥

సీ॥ భూతపంచకమెందుబొడమెనంచనవినియాత్మలో నేనాత్మననెటిభ్రాంతి। తనకుదాగలిగెను దానిమహత్త త్వమనిమూలమాయనియనిరిదాని। కుదయించెనొకగు ణక్షోభిణియది గుణత్రయమునుబుట్టించె తామసమున। గలిగెనభంబు తద్గగనమందనిలమాయనిలమందనలమా యనలమందు। జలముజలముననవనియీ సర్వమునవి। రాట్టుజన్మించెవినుమావిరాట్టుశివున। కాదితనువయ్యెత క్షణ యంగసమితి। సకలసురలు ప్రకృతిసర్వ సాక్షు లయ్యె ॥౫॥

గీ॥ నీకుశివునకుగల యట్టినిజగుణముల। విడచికను గొను మీశుండువేరెలేడు। ఆశరీరాష్టకమునునీవరయు దరయ। దాశరీరాష్టకంబునిన్నునఘయనినా॥౬॥

సీ॥ కర్తత్రయమునకు కర్తలెవ్వరుపాప పుణ్యంబులె వరినిబొందునాత్మ। తనువులోపలనెట్లు తాప్రవేశించును మృత్యువెవరినిబట్టి మిడుకజేయు। ననవిని ప్రజలందరొ నరించుప్రజలకుదీపమంభోజాప్తుజేపగిదిని। శోభించకను తమస్వప్రభచేరాత్రిపగలొక్కరీతిని ప్రజ్వరిలుచు। సాక్షు

త్రైయ్యేంద్రు రారీతిసకలతత్వా । ములపనులకెల్లసాక్షివై వె లుగుదీవు । సూర్యుడుదయింప మేదినిసురపతిషుస్సు ।లాచ రించెటికర్మఫలములరెంటి ॥ ౭॥

గీ॥అకుగ్రాడంటనిపగిదినీవంటవనఘ। సుకృతములను దేహమెరుగదదితిజడంబు।చంటిపిల్లలబాబుచ్చిచంకినట్లు। పుణ్యాపాపములనుజ్ఞాని పొగరణచునూ॥౮॥

సీ॥ ఖండముగాకనఖండమైగగనంబు ఘటకారుడొాన రించుఘటములందు । జొచ్చినవిధమాత్మజొచ్చుతత్వము లందు । జలపూర్ణఘటములోజలజహితుడు । బింబించ్చి కలశంబు భిన్నమైపోయిన నర్కుండు జావనట్లాత్మజావ। దంగ్గంబుపంచత్వమందినప్రళయముల్ రెండుపిండమున బ్రంహ్మాండమందు । ప్రళయములు రెండుగలిగుండుప్రళ యమొకటి । గురునిచేగల్గునివి మిధ్యలెరుగుమితర । బో ధలెవ్వియుదీనితో బోలవిలను । మేలుసమకూర్చు నీకిది చాలుచాలు ॥౯॥

క॥ అనిబోధించినదేశికు । గనినుతులొాసరించి పూజ గావించిముదం । బునబొాందెతిరిగియీబోధను। వినకను నృతతిజొారదు తల్లికడుపున్ ॥౧౦॥

గీ॥ భాగవతకృష్ణుడీ బోధభావమందు । నంమ్మితక్కి నబోధలజింమివైచె । అమలకమలమరందంబు నానుతేటి । బొావనేర్చునెదుత్తూరపుష్పములకు ॥ ౧౧॥

ఇతిశ్రీమద్భాగవతకృష్ణవిరచిత గురుశిష్యసంవాదైకాదశకం

సమాప్తం.

౧౨. కందార్థచతుష్కం ॥౪॥

శ్రీమద్భాగవతాంన్వయ। తామరసాక్షునకుకృష్ణ శాస్త్ర్యమరునకుఙ్। మామకగురునకుభక్తిని। నేమ్రొక్కి రచింతువినుడీ॥ నేర్పామీరగనూ*వోజనులార। నిగమాంతార్థమునూ*యేమానియునరాక యేకావఙాబ్రంహ్మోమం। ద్దీమాయజగమంత్రయేప్పాటాయను లేందే * నేర్పా మీరగనూ-వోజనులార। నిగమాంతార్థమునూ ॥౧॥

ఈవిశ్వములోనొకసతి । తావింన్నప మాచరించెత నదేశికుతో।వోవిప్రవర్యనేనన। నేవిధపుదో తెలియజెప్పు॥ *మిద్దికూడదనకా । శాంత్యోనెనామది ఇదివినకా*పావన చరితనాపలికేనిట్లనిగురు । డీవేబ్రంహ్మవు మేనులేగానం చనుకుంట్టి *ఇదికూడదనకా - శాంత్యోనెనా మదిఇది వినకా ॥౨॥

అనినవినిఆపెయిట్లనె । తనువులుయెంన్నొట్లుగలిగెతనువులనెల్లం । కనినట్టిదెవ్వరిదియే । ఘనునకుజంన్మించ్చె ననిన॥ కరుణాతోడుతనూ*చూచిపలికె పరిపూర్ణమున నూ*మనసూబుట్టెనుదాని మహిమేయీసకలాము। మన సూబ్రంహ్మమునందు । మడశీనమాటేది । కనినమీ దటనూ * చూచిపలికె । పరిపూర్ణముననూ ॥3॥

దానబుట్టినదిగనుకనె । దీనికియీమహిమగలిగెదేవు డనంగ్గా । మానసమెజీవుడనినను । మానసమేవిశ్వమని న॥ మరిమేనులనినా*మానసమేన। ద్గురుశిష్యులనినా*మా నాసమిప్పుడీ మర్మాముగురునీచె । తానెరుగునోనాడె ।

తానె లేకుండాను । మరి మేనులనినా॥ మావనమేన-ద్గురు శిష్యులనినా ॥౮॥

ఇతి శ్రీమద్భాగవత శ్రీకృష్ణవిరచిత గురు శిష్య సంవాదంబను కంద్వార్థ చతుష్కం

౧౭॥ సంపూర్ణము.

శ్రీమద్భాగవత శ్రీకృష్ణదేశికప్రభు
మహారాజసహిత శ్రీమత్ ఫీల్ఖానా శ్రీశంకరదేశికప్రభు
మహారాజుకీజై.

శ్రీమద్వేదాంతసారనీయ, సచ్చిదానంద రహిత, ప్రకృతి ద్వయాతీత, కేవలాత్మ, అశరీర, అచల, స్వరూపులైన, శ్రీమత్ఫీల్ఖానాశంకరప్రభు, నిజగురుస్వాములవారి ప్రియశిష్యులైన, మాధవరాజు వెంకటప్పా రావు, మాదిరాజు సూర్యారావు, యీ యిరువురచే అచ్చుకూర్పించి ప్రకటింపబడినభక్తజన ముక్తావళియను సద్గురుసంకీర్తనలుగల గ్రంథము సర్వంబును

సంపూర్ణము.

10953